# నిండు చంద్రుడు

-మిత్రా

భూమాతలోని మరొక భాగానికి వెలుగు నిచ్చేం దుకు పశ్చిమం వైపు పయనిస్తున్నాడు అర్కరుడు.

చల్లని గాలి.. క్రొత్త జంటలకు గిలిగింతలు రేపేందుకు.. మెల్లిగా వీస్తోంది.

దూరంనుంచి కోకిల పాట గాలిలో 'కుహూ కుహూ' అంటూ అలలు అలలుగా తేలివస్తోంది.

వాతావరణం ఆహ్లాదంగా ఉంది.

కాని, ఇవేమీ ఆస్వాదించే స్థితిలో లేదు ఆమె. పెరటిలోని మామిడి చెట్టుకి కొంచెం అవతలగా ఉన్న నూతి గట్టు మీద కూర్చుంది.

ఓ కన్నీటి చుక్క నిశ్శబ్దంగా చెంప మీద జారింది. దానికి తోడుగా మరొకటి.. మరొకటి...

"మిత్రమా! ఏమిటి, ప్రతిరోజూ బయటికి పంపించేస్తున్నావు మమ్మలని? మేమందరం వెళ్ళిపోతే, నీకు తోడెవరు ఉంటారు?" అని అడుగుతున్నట్లు ఉన్నాయి.. ఆ కన్నీటి చుక్కలు.

ఏం చెబుతుంది?

"మీరివ్వవలసిన ఇరవై వేలు ఇస్తేగానీ, మీ అమ్మాయిని మేము కోడలిగా అంగీకరించం." అని ఖరాఖండీగా చెప్పేశారు అత్తా మామలు... నాలుగు నెలలు క్రితం. పైకి ఎంతో మంచిగా కనిపించే ఆ పెద్ద మనిషి కూడా ప్రక్కనే ఉండి ఏమీ మాట్లాడలేదు.

అప్పటి నుంచే తనకీ బాధ. భర్తతో కలిసి ఉండేందుకు... ఇరవై వేలకూ సంబంధం ఏమిటి? అని ప్రశ్నించలేకపోయింది. ఏదో ఒకరోజు అతను రావచ్చేమోననే ఆశతో ఎదురుచూస్తోంది.

అందవలసిన డబ్బు సకాలంలో అందక పోవడంతో ఇరవై వేలు, కట్నంలో బాకీ పెట్టాడు తండ్రి. ఉన్న 'కొద్ది' పొలమో, ఇల్లో అమ్మేస్తే ఆ డబ్బు వస్తుంది. కాని, తర్వాత వారి పరిస్థితి ఏమిటి? అప్పుచేస్తే వడ్డీలు కట్టాలి.

పంట అమ్మి డబ్బు సర్దాలన్నా ఇంకో ఆర్నెల్లు ఆగాలి.



తనకేమో చదువులేదు. పల్లెటూరు కావడంతో పాత ఆచారాల పేరుతో 'వంటా వార్పూ' నేర్పి; 'ఆదర్శ గృహిణీత్వం' నూరిపోసింది అమ్మ.

అసలా బ్యాంకు వాళ్ళ సంబంధం ఆశించడం తమ తప్పేనేమో? పెళ్ళి చూపులనాడు ఆ కుర్రాడు

...ని... లాల్చీ పైజమాలో. చిన్ని ఆశ.. అంతే. మణులూ, నగలూ... ఏమీ అక్కరలేదు. అతని అడుగులో అడుగువేస్తూ... మామిడి కొమ్మమీద చిలకలు లేవూ?

తనూ మనిషే. కోరికలు ఉండవా? ఇరుగు పొరుగూ సూటిపోటి మాటలు అప్పుడే ప్రారంభ మౌతున్నాయి.

భర్త గుండెల్లో వెచ్చగా, భద్రంగా నిద్రపోవాలను కోవడం బహుశా మగువలు కోరుకోకూడని కోరికేమో!

ఏమీ చేయలేని నిస్సహాయత అంటే ఇలాగే ఉంటుందా?

" ఓ కన్నీరా! నువ్వు కూడా వెళ్ళిపోతున్నావా? వద్దు, వద్దు" అని చెప్పుకోలేకుండా నా గొంతు నొక్కేశావు గదా దుఃఖమా!

అప్పటికే కొంగు చివరలతో కళ్లొత్తుకుంది పావని.

"ఏడుస్తున్నావటే పిచ్చితల్లీ?" అంటూ తలమీద చెయ్యేసింది ఆప్యాయంగా.

ఆమె దుఃఖం తగ్గబోయి, రెట్టింపయింది.

"ఊరుకో పావనీ! మీ నాన్న గారిని పంపి నే మాట్లాడిస్తాగా!" అంటోంది సావిత్రమ్మ.

ఈ లోపు తండ్రి లోపల్నుంచి పెరట్లోకి వచ్చి తొంగిచూశాడు.

తల్లి వళ్ళో తలపెట్టుకుని ఏడుస్తోంది పావని!

రామయ్య గుండె కదిలింది. కూతుర్ని అంత అమాయకురాలిగా పెంచడం తమ మొదటి తప్పు.

ఆమె సుఖపడాలనే ఉద్దేశంతో ఎక్కువ తాహతు సంబంధం జోలికి పోవడం రెండవతప్పు.

ఈ నేపథ్యంలో కట్నంలో కొంత బాకీ పడితే, దానిని సర్దలేక కూతుర్ని 'ఏడిపించడం' మూడవ తప్పు!

ఇదిగో, దీనినే సరిదిద్దాలి.

ఇరవై వేల కోసం పెళ్ళాం ముఖం చూడడంలేదు ఆ కుర్రాడు. నవ్వు వచ్చింది రామయ్యకి.

ఇ... ర... వై... వే... లు!

మానవ సంబంధాలన్నీ డబ్బుతోనే ముడిపడి ఉంటాయా? ఆయన ఓ క్షణం ఆలోచించి.. ఒక నిర్ణయానికి వచ్చేడు.

"సావిత్రీ!" అని పిలిచాడు. ఆమె తల త్రిప్పి చూసి, "...వచ్చే" అంటూ లేచింది. రామయ్య లోపలికి నడిచాడు.

సావిత్రమ్మ కూతురి కళ్ళుతుడిచి "...ఊరు కోమ్మా!" అంటూ లోపలికి వచ్చింది. వెనకాలే పావని కూడా వచ్చింది.

"పావనీ! కాసిని మంచి నీళ్ళు తీసుకురామ్మా! అని లోపలికి పంపించాడు రామయ్య. భర్త ఉద్దేశ్యం అర్థమైంది సావిత్రమ్మకి. తనకి ఏదో చెప్పాలనుకుంటు న్నాడు.

"ఏమిటండీ?" అంది.

గాఢంగా నిట్టూర్చాడు ఆయన. "ఇల్లు తనఖా పెడదాం అనుకుంటున్నాను సావిత్రీ!" అన్నాడు.

## నవ్వులూ - పువ్వులూ

భార్య: ఏమండోయ్, నేను తయారు చేసిన పాయసం ఎలా ఉంది?

భర్త : నువ్వు తయారు చేసిన పాయసం తాగటం కన్నా విషాన్ని అమృతంలా తాగొచ్చు! నిన్ను కట్టుకున్నందుకు ఎన్నేళ్ళు పడాలో ఈ బాధలు.

భార్య: అయితే ఇదిగో ఈ విషాన్ని తాగేయండి. ఇక మీరేం బాధలు పడక్కర్లేదు. మీ సుఖమే నా సుఖం.

-దుప్పడ మూర్తి,
రేచర్లపేట,
ఇ.నం.3-8-30,
కాకినాడ.

అదిరిపడిందామె. "ఏ...మి...టం...డీ...మీరనేది?'

"నిజం సావిత్రీ! అల్లుడు బ్యాంకులో పనికదా అని ఆశ పడితే, ఇలా జరిగింది. పెళ్ళి అయికూడా ఇంట్లోనే ఉండిపోయిన దాన్ని చూసి తలొక మాటా అంటున్నారు. మనకి డబ్బు చేతికి అందేసరికి ఎంతకాలం పడుతుందో? ఈ స్థితిలో ఇంకా ఎంత కాలం ఇలా ఉంచుతాం. అయిందేదో అయింది. ఇక తప్పదు. అది అలా ఏడుస్తూ కూర్చుంటే మనం ఎలా అన్నం తినగలం?" అన్నాడు రామయ్య.

సావిత్రమ్మకి ఏం చెప్పాలో తెలియలేదు. భర్త చెప్పేది గూడా నిజమే!

"కానీ... వడ్డీ అదీ... మనకి వెనక గూడా ఆధారం పెద్దగా ఏమీ లేదు గదండీ!" అంది సందేహిస్తూనే.


"ఆ ఆలోచనతోనే ఇన్నాళ్ళూ ఆగాను సావిత్రీ. వాళ్ళయినా కొంచెం మానవత్వం చూపిస్తారను కున్నాను. కానీ అటు వాళ్ళు కూడా భీష్మించుకుని కూర్చున్నారు. ఇక ఏం చేద్దాం?" విరక్తిగా నవ్వాడు ఆయన.

సావిత్రమ్మ ఏమీ మాట్లాడలేదు.


"సరే, నేను వెళ్ళి మునసబుగారిని కలుసుకుని వస్తాను." అంటూ బయలుదేరబోయాడు. ఈలోపు పావని మంచి నీళ్ళు తీసుకు వచ్చింది. అవి త్రాగేసి, "... వస్తాను" అంటూ గుమ్మం వైపు కదిలాడు.

కానీ....

అప్పుడే లోపలికి ప్రవేశిస్తున్న వ్యక్తిని చూసి, ముగ్గురూ ఆశ్చర్యపోయారు.



# రెహమాన్ సంగీతం



ప్రస్తుతం ఎ.ఆర్. రెహమాన్ సంగీతానికున్నంత క్రేజ్ మరెవరికీ లేదంటే అతిశయోక్తికాదు. హిట్స్ మీద హిట్స్ ఇస్తున్న రెహమాన్ తాజా చిత్రం ఆడియోహక్కుల అమ్మకాలే ఇందుకు నిదర్శనం.

మణిరత్నం - రెహమాన్ కాంబినేషన్‌లో వస్తున్న బొంబాయి చిత్రం తెలుగు, తమిళం, హిందీ మూడు భాషల ఆడియో కాసెట్ రైట్స్ ఒకకోటీ పదమూడు లక్షలకి అమ్ముడయ్యాయట. ఇందులో తమిళ రైట్సే 33 లక్షలట. దటీజ్ రెహమాన్!

-మౌర్య

భోజనం పూర్తిచేసి, ముందు వరండాలో పడక కుర్చీలో మేను వాల్చాడు భానుమూర్తి. 'బ్రేవ్' మనే త్రేనుపు ఆయన భుక్తాయాసాన్ని సూచిస్తూ బయటకొచ్చింది.

"నాగమణీ! కొంచెం వక్కపలుకు తీసుకురా!" అంటూ లోపలికి కేకేశాడు భార్యని.

"వస్తున్నా... నిముషం ఉండండి" అంటూ కొడుక్కి వడ్డించడం పూర్తిచేసింది నాగమణి. ఆదివారం కావడంతో అతడు కూడా ఇంట్లోనే ఉన్నాడు.

తల్లి వడ్డించిన భోజనాన్ని నిశ్శబ్దంగా తినసాగాడు.

ఈలోపు నాగమణి వక్క పలుకుల డబ్బా తీసుకుని భానుమూర్తి వద్దకు నడిచింది.

"ఇదిగో వక్క అడిగారుగా! తీసుకోండి" అంటూ అందించింది.

"ఏం వక్కో గానీ...చూశావా వాళ్ళ గీర్వాణం. మళ్ళీ గుమ్మంలో అడుగుపెట్టారా?" అన్నాడు ఆయన వక్క పలుకు నోట్లో వేసుకుంటూ.

"ఎవరి గురించీ చెప్తా" అంది నాగమణి.

"ఇంకెవరూ, వరసకు అన్నయ్య అవుతాడే నీకు.. రామయ్య బావగారు" ఆయన కంఠంలో ఎకసెక్కం నిండి ఉంది.

"ఆఁ, ఆఁ! నిజమే. ఎగ్గొట్టాల్సిన కట్నం ఎలాగూ ఎగ్గొట్టేశాడు. ఇంక ఏముఖం పెట్టుకుని వస్తారు?" భర్తకి వంతపాడింది నాగమణి.

"పోనిద్దూ. అంతగా అయితే వాళ్ళ పిల్లని వాళ్ళ దగ్గరే ఉంచేసుకుంటారు. ఏమిటట ఇప్పుడు? మన వాడికేం తక్కువ? బ్యాంకు ఉద్యోగం. వీళ్ళ టెక్కు ఎన్నాళ్ళో మనమూ చూద్దాం." అన్నాడు భానుమూర్తి.

"అంతే! ఇంకో నెల చూసేది. ఓ కబురు చేద్దాం. ఇస్తే ఆ ఇరవై వేలూ కూడా ఇస్తారు. లేదంటే... మీరే అన్నారుగా.. మనోడికేం తక్కువ, కళ్ళకద్దుకుని పిల్లనిస్తారు ఎవరైనా." అంది నాగమణి.

భానుమూర్తి గర్వంగా నవ్వేడు. కొడుకు ప్రయోజకుడైనాడు. తమ మాట జవదాటడు. ఇంకేం కావాలి?

నాగమణి లోపలికి వెళ్ళింది. "కాసిని మజ్జిగ 'ఇవ్వమ్మా'" అన్నాడతడు. ఆమె మజ్జిగ పోస్తూ అంది. ఏరా శ్రీకాంతూ!మీ నాన్నగారు ఏమంటున్నారో విన్నావా? అదే మంచిది.నాలుగు నెలలైంది. ఇంత వరకూ పైసా ఇచ్చారా వాళ్ళు? కనీసం ఫలానా అప్పుడు ఇస్తామని ఓ ఉత్తరం ముక్కైనా వ్రాశారా? వాళ్ళకే అంత పొగరైతే..." ఇంకా ఏమి అనేదో గానీ, అప్పటికే అతడి భోజనం పూర్తయిపోయింది.

మౌనంగా లేచి పెరట్లోకి వెళ్ళిపోయాడు. నాగమణి కంచం తీయడంలో నిమగ్నమైంది.

చేయి కడుక్కుని వచ్చిన తర్వాత, మధ్యగదిలో కూర్చుని ఆనాటి పేపరు తిరగేయసాగాడు శ్రీకాంత్. పావుగంట తర్వాత నాగమణి కూడా వచ్చింది.

"ఒరే శ్రీకాంతూ!" అంది.


'ఏమిట'న్నట్టు చూశాడు. "పోనీ మీ నాన్న చెప్పినట్లు చేయరాదూ?" అంది.

"ఏం చేయమన్నారు?"

ఆమె ముఖం పెడసరంగా మారిపోయింది. " ఓ ఉత్తరం వ్రాసేయి. 'మీరు ఇవ్వాల్సిన డబ్బు పది రోజుల్లో ఇచ్చారా సరి లేదా విడాకులకి సిద్ధం కమ్మ'ని వ్రాసేయి. నీకేమిట్రా? ఏదో పిల్ల ఓ మాదిరిగా ఉందని ఒప్పుకున్నాం గానీ లేకపోతే లక్షలు ఇస్తామన్న వారు లేరు! కాబట్టి ఆ పనిచేయి" అంది.

కుర్చీలో నుంచి లేచాడు శ్రీకాంత్. "సరే నమ్మా! అలాగే చేద్దాం. ఉత్తరానికయితే రెండు మూడురోజులు పడుతుంది. ముఖతః అయితే వెంటనే తెలిపోతుందిగా విషయం" అన్నాడు.

నాగమణి ఓ క్షణం కొడుకు వంక ప్రేమగా చూసింది.



## బాధ!

ఓ యువకుడు డాక్టర్ దగ్గరికి వచ్చి తన వ్యాధిని గురించి వివరించాడు.

"రోజూ అందమైన ఆడవాళ్ళు నా పక్కగది తలుపులు కొడుతున్నట్టు ఒకటే కలలు డాక్టర్ గారూ" అన్నాడు.

"దానికి అంత కంగారెందుకు?"

"మీ గది తలుపులు కాదుగా! పక్కగదిని కదా!" అన్నాడు డాక్టరు.

"ఔనండి డాక్టర్! అదే బాధ! నా గది తలుపులు కొట్టడం లేదనే నాబాధ!"

**-ఎస్.తిరుపతి**
మామిడిపల్లి.

"వెర్రి నాగన్నా! దీనికి మళ్ళీ ఛార్జీలు వందలు ఖర్చా? దండగ. ఓరోజు పోయినా ఫర్లేదు. ఉత్తరం చాల్లే. " అంది.

నిట్టూర్చాడు శ్రీకాంత్. "నిజమే నమ్మా! వెర్రి నాగన్ననే. అందుకే వెళ్లాను. ఎందుకో తెలుసా?" క్షణం ఆగి చెప్పాడు.

"పావనిని మనింటికి తీసుకువచ్చేందుకు."

బాంబు పడినట్టు అదిరిపడింది నాగమణి. "ఏమిట్రా?" నిదానంగా నవ్వాడు శ్రీకాంత్.

"నీకేమైనా పిచ్చిపట్టిందా?" అరిచినట్లుగా అంది తిరిగి ఆమె. ఈ గొడవకి భానుమూర్తి కూడా లోపలికి వచ్చాడు.. 'ఏమిటి సంగతి?' అంటూ.

"చూశారా మీ సుపుత్రుడు ఏమంటున్నాడో.. పెళ్ళాన్ని తెచ్చుకుంటాడట" భర్తతో చెప్పింది నాగమణి. ఆమె కంఠంలో ఇందాకటి ప్రేమ లేదు.

"ఏమిట్రా నిజమేనా?" అన్నాడు భానుమూర్తి కోపంగా.

శ్రీకాంత్ కోపం తెచ్చుకోలేదు. శాంతంగానే అన్నాడు. "అవును నాన్నా! అది సరే,నా భార్యని నేను తీసుకువస్తానంటే మీకు ఎందుకు అంతకోపం?" అన్నాడు.

నాగమణి గుండెలు బాదుకుంది. "ఓరి కొడుకో! ఏమన్నా మందుగానీ తిన్నావేమిట్రా? ఇన్నాళ్ళూ మేం చెప్పినట్లు వినేవాడివి. ఇపుడు 'నా భార్య' అనే స్థాయికి వచ్చావురా!"

శ్రీకాంత్ అప్పటి దాకా శాంతంగానే ఉన్నాడు. కానీ అప్పుడు సడెన్‌గా బరస్ట్ అయ్యాడు.

"ఆఁ, అవునమ్మా! మందు తిన్నాను. ప్రేమ అనే మందు తిన్నాను. నేను ఒక్కడినే కదా-మళ్ళీ మిమ్మల్ని బాధపెడితే ఎలా ఫీలవుతారోనని ఇనాళ్ళూ నోరు మూసుకుని కూర్చున్నాను. కానీ, మీరు డబ్బు కోసం ఎంత నీచమైన ఆలోచనలు చేస్తున్నారో గమనించారా?"

భానుమూర్తి గూడా కోపంతో "గ్రుడ్డు వచ్చి పిల్లని వెక్కిరించిందనీ నువ్వా మాకు చెప్పొచ్చేది?" అన్నాడు.

"గ్రుడ్డు పిల్లని వెక్కిరించడం కాదు నాన్నా! నా స్థితికి నన్ను నేనే వెక్కిరించుకుంటున్నాను. కట్నం తీసుకోకుండా పెళ్ళి చేసుకుందామనుకున్నాను. కానీ, మీరు పడనిచ్చారా? అదయింది. ఆ అమ్మాయి అక్కడ.. నేను ఇక్కడ.ఎవరం సుఖపడ్డాం? చివరికి, ఇరవైవేల కోసం ఇంట్లోంచి తరిమేశాం? మనకేం తక్కువని...నాకు ఉద్యోగం ఉంది. ఇల్లుంది. అయినా ఇంకా అవతలి నించి పిండుకుందామనే!"

"ఏమిట్రా పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నావు?" అన్నాడు భానుమూర్తి.

కొడుకు హఠాత్తుగా ఎదురు మాట్లాడడం ఆయనకి భరించడం కష్టంగా ఉంది. ఉన్నట్టుండి తన పెద్దరికం తగ్గి పోయిన ఫీలింగ్.

"లేదు నాన్నా! పెద్ద మాటలు మాట్లాడే అర్హత నాకు లేదు. ఏదో వస్తువుకు రేటు పెట్టినట్లుగా నాకు మీరుకట్నం రేటు నిర్ణయించేటప్పుడు ఏమీ మాట్లాడలేదే.. అప్పుడే నాకు సగం అర్హత పోయింది. తర్వాత మీరు ఆ అమ్మాయిని మిగిలిన డబ్బు తీసుకు రాకుండా ఇంట్లోకి రావొద్దు అని అన్నప్పుడు నోరు మెదపలేదు చూడూ... అప్పుడు మిగతా సగం పోయింది" అన్నాడు శ్రీకాంత్.

నాగమణి కొయ్యబారిపోయి చూస్తోంది. కొడుకు 'మాట్లాడగలడ'ని ఆమె ఊహించలేదు. అతి కష్టం మీద నోరు పెగల్చుకుని "ఏమిటండీ.. వీడికి పిచ్చేమైనా..." ఆమె మాటలు పూర్తికాలేదు.

"అదే నీ కోరికయితే తీరదమ్మా! చేసిన తప్పు ఇప్పుడైనా సరిదిద్దుకోకపోతే మాత్రం.. అప్పుడునిజంగా పిచ్చిపడుతుంది." అన్నాడు శ్రీకాంత్.

"ఆహా! అలాగా. అయితే ఆ రోజు మరి నువ్వు కూడా ప్రక్కనే ఉన్నావుగా. పెళ్ళాం అంటే అంత ప్రేమ ఉంటే అప్పుడే లోపలికి తీసుకురాలేపోయావా? ఇన్నాళ్ళు ఎందుకు ఆగినట్లు?" అన్నాడు భానుమూర్తి.

శ్రీకాంత్ ఏమీ మాట్లాడలేదు. భయంకరమైన నిశ్శబ్దం వ్యాపించింది అక్కడ. రెండు క్షణాలు గడిచాయి.

"మీరు నన్ను పాతిక సంవత్సరాలు పెంచారు నాన్నా! ఆ అమ్మాయి నిన్న గాక మొన్న వచ్చింది. ఆ పిల్ల ముందు 'నువ్వు బయటికి పో' అని మీరు తనతో అంటే 'కాదు, లోపలికిరా' అని నేను మళ్ళీ వెంటనే అని, ఆ పిల్ల ఎదుట మీ పరువుతీయనా! అలా చేస్తే ఆ అమ్మాయి దృష్టిలో మీకు విలువ ఉంటుందా? అటువంటి మీకు తన వద్దనించి గౌరవం లభిస్తుందా? తల్లి దండ్రుల ఎదుటే తనకొంగు

## జూహీ కోరిక



ఇటీవల జుహీచావ్లా సడెన్‌గా బొంబాయిలో కనిపించలేదు. చాలామంది 'బాలీవుడ్' జనాలకి బహుశా ఆమె ఫ్రెండ్ జయ్ మెహతాతో సరదాగా ఏ గోవాకో వెళ్లిందనుకున్నారంతా. కానీ తర్వాత తెలిసింది. జుహీ వెళ్ళింది గోవాకి కాదు షిర్డీకని.

షిర్డీకి వెళ్ళి బాబాని దర్శించుకొచ్చిందట. అంత రహస్యంగా వెళ్ళి ఏం కోరుకుని ఉంటుంది అని కొంతమంది అనుకుంటే ఏముంది తన పెళ్ళి గురించే అయుండొచ్చు! అని తేల్చిపారేస్తున్నారు ఇంకొందరు.

పట్టుకోబోయాడని భ్రమించి, రేపు నామీద అధికారాన్ని వెలగబెట్టాలని చూస్తే.. ఆ చెడు అభిప్రాయాన్ని ఎవరు తొలగించగలరు; చెప్పు నాన్నా, ఇదంతా నేను ఆలోచించలేదంటావా?" అన్నాడు నిదానంగా శ్రీకాంత్.

భానుమూర్తి, నాగమణి అబ్బురంగా చూశారు. కొడుకు 'ఏమీ మాట్లాడకపోవడం' వెనకాల కారణం ఇదా? తమ కోసం నాలుగు నెలల పాటు క్రొత్తగా పెళ్ళయినా... సుఖాన్ని వదులుకుని...

వీడినా తాము 'పిచ్చెక్కిందా' అన్నది?

"నాన్నా! తప్పో, ఒప్పో మీరొక మాట అన్నారు. నేనూ ఏమీ అనలేదు. టైం బాగానే అయిపోయింది. ఇప్పుడు మనం కదిపినా, వాళ్ళు కదిపినా ఆ విషయానికి అంత తీవ్రత ఉండదు. కాబట్టి, ఇంకా పంతాలకు పోకుండా ఒక అంగీకారానికి వస్తే మంచిది. నేను అంతా సర్దగలను అనుకుంటున్నాను. ఇవా కాదంటారా..." అంటున్న శ్రీకాంత్ పెదవుల మీద అరచేయి ఉంచాడు భానుమూర్తి.

తండ్రి భావం అతనికి అర్థమయింది.

-అదిగో, అలా తన భార్యని తీసుకు వెళ్ళేందుకు వచ్చిన శ్రీకాంత్‌నే, ఆశ్చర్యంగా చూస్తున్నారు రామయ్య, సావిత్రమ్మ, పావని.

ముందుగా సావిత్రమ్మ తేరుకుంది. తర్వాత రామయ్య. చివరిగా పావని. ఆమె సిగ్గుపడి, లోపలికి వెళ్ళిపోయింది.

"రా బాబూ! రా. అమ్మా నాన్నా కులాసాగా ఉన్నారా?" అంటూ నవ్వుతూ పలకరించాడు రామయ్య.

"ఆఁ" అంటూ తనూ మొహమాటంగానవ్వాడు శ్రీకాంత్. మంచినీళ్ళు తెస్తానని లోపలికెళ్ళింది సావిత్రమ్మ.

కుర్చీ జరిపి, "కూర్చో బాబూ" అన్నాడు రామయ్య. శ్రీకాంత్ కూర్చున్నాడు.

"నేనే రెండు రోజుల్లో వద్దామనుకుంటున్నాను బాబూ! ఇక్కడ అమ్మాయేమో నీమీద బెంగ పెట్టుకుంది." ఆయన కంఠం గాద్గదమైంది.

మామగారి బాధని పసిగట్టేడు శ్రీకాంత్. "ఇంక ఆ అవసరం ఉండబోదు మామయ్యా. నేను వచ్చానుగా!" అన్నాడు.

"సంతోషం నాయనా! చాలా సంతోషం. బావగారు చెప్పిన ఆ డబ్బు కూడా..."

ఆయన మాటల్ని మధ్యలోనే త్రుంచేశాడు శ్రీకాంత్.

"డబ్బుదేముంది మామయ్య! అదెలాగో అలా సర్దుబాటవుతుంది. దానికంటే ఎక్కువ అయినవి కొన్ని ఉన్నాయి. అందుచేత, మీరు అవన్నీ మర్చిపోండి. మా అమ్మా నాన్నని ఒప్పించి నేను ఇటు వచ్చాను.'

సావిత్రమ్మ మంచినీళ్ళు తీసుకొచ్చింది. అవి త్రాగేశాడు శ్రీకాంత్.

"బావున్నారా అత్తయ్యా? పావని ఏదీ?" అన్నాడు.

"లోపలి గదిలో ఉంది నాయనా. వెళ్ళు" అంది సావిత్రమ్మ.

గుమ్మం వారగా నుంచుని ఉంది పావని. అతడామె దగ్గరగా వచ్చాడు. ఆమె తల దించుకుని ఉంది. అతడు ఆమె చుబుకాన్ని కుడిచేతి రెండు వ్రేళ్ళతో ఎత్తి పట్టాడు.

"ఏయ్! ఎలా ఉన్నావ్?" అన్నాడు.

"......."

"కోపమా?"

తల అడ్డంగా త్రిప్పింది. కళ్ళలో సన్నటి నీటి పొర.

"ఏమిటీ, నాకోసం బెంగ పెట్టుకున్నావా?" చిన్నగా నవ్వేడు.

ఆమె క్రింది పెదవిని పంటితో నొక్కి పెట్టడం తెలుస్తోంది. కన్నీరు ధారగా కారుతోంది. చూపుడు వ్రేలితో వాటిని తుడిచాడు. హఠాత్తుగా అతణ్ణి చుట్టుకుపోయింది పావని. ఆమె తలని గట్టిగా హత్తుకున్నాడు హృదయానికి. అతని చొక్కా తడుస్తోంది.

అతనికీ కంటిలో నీరు పొరగా ఏర్పడింది.

"నే వచ్చేశాగా. ఇంక అలా ఏడవకూడదు. మనని ఇంకా ఎవరూ ఏమీ చేయలేరు. సరేనా? ఇన్నాళ్ళు నీ బాధ నువ్వు బయటికి చెప్పుకున్నావు. నేను గుండెల్లోనే దాచుకున్నాను." అన్నాడు మంద్రంగా.

ఆమె మెడచుట్టూ అతని చేతులు కవచం లాగా ఏర్పడ్డాయి. మరింత గట్టిగా హత్తుకుని, ఆమె నుదుటి మీద ముద్దు పెట్టుకున్నాడు.

ఎంత డబ్బు పెడితే ఇలాంటి ప్రేమానురాగాలని పొందగలం? అనిపించింది అతనికి.

"ఏయ్ పవీ! ఇటు చూడు ఓసారి..." అన్నాడు.

ఆమె కొద్దిగా తల పైకి ఎత్తింది. అతడు ఓ కన్ను మూసి, ఓ కన్ను తెరచి, పెదవులు గుండ్రంగా చుట్టాడు.

ఆమె దుఃఖం మరిచిపోయింది. అయినా కన్నీటి చుక్కలు వచ్చాయి.

"మిత్రమా! ఇన్నాళ్ళుగా మేము బయటికి వస్తూనే ఉన్నాం. ఇపుడూ వచ్చాం. కానీ రెండు సందర్భాలకీ మధ్య తేడాని గుర్తించి, ఆనందంగా జీవించు నేస్తం!!' అని చెపుతున్నట్లుగా ఉన్నాయి.. ఆ కన్నీటి చుక్కలు.


పి.వి.ఎస్.ఎస్.శర్మ
ఇ.నం.8/275-3, గొడుగుపేట,
మచిలీపట్నం - 521 001.
కృష్ణా - జిల్లా.